క్లుప్తంగా

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు



జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు

భానుపురి : సూర్యాపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు ఆదివారం పట్టణంలోని ఓ కార్యక్రమంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, తంగెళ్ల లక్ష్మీకాంతరెడ్డి, మండల కార్యదర్శి సుదగాని నాగేశ్వర్‌రావు, వీరయ్య, వెంకన్న, సత్యనారాయణరావు, భిక్షారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

నాగారం : బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదులుగౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాగారం మండలం పేరబోయినగూడెం సమీపంలోని బిక్కేరువాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పేరబోయినగూడెం వద్ద పట్టుకొని సీజ్‌చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

మహిళల ఆర్థిక తోడ్పాటుకే ఉచిత ప్రయాణం



కోదాడ డిపోలో ఉచిత బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడఅర్బన్ : తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆమె ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కోదాడకు చేరుకొని కోదాడ ఆర్టీసీ డిపోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి బస్సులో కొద్దిదూరం ప్రయాణించారు. అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణలో పేద మహిళలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోదాడఅర్బన్ : పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఏపీలోని కృష్ణా జిల్లా నందిగామలో ఆదివారం నిర్వహించిన 4వ జాతీయ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్ షిప్– 2023 పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎం.వైభవీ, జి.మనోజ్ఞ బంగారు పథకాలు సాధించారని, అలాగే టి.భాను, ప్రసన్న, పి.రాణి వెండి పతకాలు సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను చైర్మన్‌తో పాటు కళాశాల అకడమిక్ సలహాదారుడు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ నాగార్జునరావు, అధ్యాపకులు అభినందించారు.

ఉపాధి పనులపై సోషల్‌ఆడిట్



పనులను పరిశీలిస్తున్న తనిఖీ సిబ్బంది

మఠంపల్లి : మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో 15నెలల పాటు చేపట్టిన పనులకు సంబంధించి ఆదివారం జిల్లా రిసోర్స్‌పర్సన్లతో తనిఖీలు చేపట్టారు. మండలంలోని పెదవీడు గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులు ముగ్గులతో మ్యాప్ వేసి అవగాహన కల్పించారు. 16న మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఓపెన్‌ఫోరం నిర్వహించి అవకతవకలపై వివరించి చర్యలు తీసుకోనున్నారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్‌పర్సన్ ప్రసన్నకుమారి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, ఎఫ్ఏ బిచ్చునాయక్ పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ వైపు రైతుల ఆసక్తి

- సాగు ఖర్చు, కూలీల కొరతను అధిగమించడంపై అన్నదాతల దృష్టి
- జాజిరెడ్డిగూడెం మండలంలో డ్రమ్ సీడర్, వెదజల్లే విధానంలోనే దాదాపు 16వేల ఎకరాల్లో వరిసాగు



సీతారాంపురం సమీపంలో డ్రమ్ సీడర్ విధానంలో సాగు చేస్తున్న వరిపంట



అర్వపల్లిలో డ్రమ్ సీడర్ విధానంలో సేద్యం చేస్తున్న రైతు

అర్వపల్లి : పంటల సాగు ఖర్చులు పెరుగుతుండటం, కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిని వినియోగిస్తున్నారు. అలాగే మరికొందరు వెదజల్లే పద్ధతిని అవలంభిస్తున్నారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో పంట చేతికొచ్చే అవకాశం ఉండడంతో రైతులు వరిసాగులో ఈ విధానాలను ఎంచుకుంటున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

ప్రస్తుత యాసంగి సీజన్‌కుగాను రైతులు సుమారు 25వేల ఎకరాల్లో వరిపంటలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేస్తుంది. ఈసారి డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతిలో 16వేల ఎకరాలకు పైగానే వరిపంటను సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొంతమంది రైతులు డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలు వేశారు. డ్రమ్ సీడర్‌తో విత్తనాలు వెదజల్లడం వల్ల నిర్దిష్టమైన అంతరంతో సాళ్లు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇది రైతులు తిరిగేందుకు, కలుపు తీసేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలుపుతున్నారు. సాధారణ పంటసాగుతో పోల్చితే డ్రమ సీడర్ విధానంలో 20రోజుల ముందే పంట చేతికొస్తుంది.

4ఎకరాల్లో సాగు చేశా



వరిసాగుకు ఇదివరకు కూలీల కొరతతో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. ఈ బాధ భరించలేక భూమి కౌలుకు ఇవ్వాలని భావించాను. అయితే వ్యవసాయ అధికారుల సూచనతో గతంలో రెండెకరాలు డ్రమ్ సీడర్ ద్వారా సాగు చేశాను. మంచి ఫలితం రావడంతో ఈసారి నాలుగెకరాల భూమి డ్రమ్ సీడర్ విధానంలో సాగు చేస్తున్నా. ఈ విధానంలో కూలీల సమస్య ఉండదు.

– కదారి నరేష్, రైతు, అర్వపల్లి

వెదజల్లే పద్ధతిలో..



వరిసాగుకు నాట్లు వేయడానికి కూలీలు దొరక్క ప్రతిసారి ఇబ్బంది అవుతుంది. దీంతో ఈసారి వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్నా. ఈ సీజన్‌లో వెదజల్లే విధానం ద్వారా 2 ఎకరాల్లో వరి సాగు చేయాలని అనుకుంటున్నా. ఈ విధానంతో రూ.10వేల వరకు ఖర్చు తగ్గే అవకాశం ఉంది.

– మనుబోతుల శివకుమార్, రైతు, అర్వపల్లి

కూలీల కొరత, ఖర్చు తగ్గుతుంది



యాసంగి సీజన్‌కుగాను మండలంలో రైతులు సుమారు 25వేల ఎకరాల వరకు వరి సాగు చేస్తారని అంచనా. అయితే రైతులకు ఖర్చు తగ్గించడం, కూలీల కొరత తీర్చుటకు సుమారు 16వేల ఎకరాలకు పైగానే డ్రమ్ సీడర్, వెదజల్లే విధానంలో వరి సాగు చేయిస్తున్నాం. ఈవిధానంలో సాగుకు సాధారణ సాగుకంటే ఎకరాకు రూ.10వేల వరకు ఖర్చు తగ్గుతుంది.

– శ్రీధర్‌రెడ్డి, ఏఓ, జాజిరెడ్డిగూడెం మండలం

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామశివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీకమాస స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆరుట్ల రవికుమార చార్యులు, క్రిష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భూదేవి, శ్రీదేవిలతో స్వామి వారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. ఈ వేడుకల్లో 25 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చకిలం కృష్ణకుమార్, బందకవి కృష్ణమోహన్, మిట్టకోల మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకోవాలి



అర్వపల్లిలో బస్సు వద్ద మహిళలతో మాట్లాడుతున్న నోముల వంశీయాదవ్

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సర్వీస్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ జేఏసీ–నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నోముల వంశీయాదవ్ కోరారు. మహాలక్ష్మి పథకం అమలు తీరుపై ఆదివారం అర్వపల్లి వైజంక్షన్ వద్ద బస్సుల్లో ప్రయాణం చేస్తున్న మహిళలతో మాట్లాడారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్, బైరబోయిన సైదులు, మహరాజు, కోటి ప్రసాద్, మల్లయ్య, మధు, గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంతో మహిళలకు మేలు

నూతనకల్ : మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఆర్థికభారం ఉండదని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచడం వల్ల ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళవెంకటయ్య, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నసీరుద్దీన్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



అర్వపల్లి : దర్గాలో ప్రార్థన చేస్తున్న దాత మున్నా

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామేలు విజయం సాధించడంతో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత, కాంగ్రెస్ నాయకుడు వేముల గోపీనాథ్ ఆదివారం అర్వపల్లి శివారులోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామేలును అఖండ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్లకుంట్ల రమేష్, వేముల భాస్కర్, వేముల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించిన దాతకు అభినందనలు

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని హజ్రత్‌ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు సందర్భంగా లైటింగ్, సౌండ్ సిస్టం, టెంట్లు ఏర్పాటు చేసిన దాత, వరంగల్‌కు చెందిన మహ్మద్ మున్నాను ఆదివారం దర్గా నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముజావర్ సయ్యద్ అలీ, హబీబ్ రెహ్మాన్, సయ్యద్ హబీబ్, సోఫీ, వంశీ, ముత్తిలింగం పాల్గొన్నారు.

కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని..

నాగారం : మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని కోరుతూ శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మైనార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ నజీర్‌పాష అర్వపల్లిలోని హజరత్ సయ్యద్ ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా వద్ద ఆదివారం 101 కొబ్బరి కాయలు సమర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ త్వరగా కోలుకోవాలని బాబాను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్.యాకుబ్, షేక్. జాన్‌సైదా, ఖాసీం, హుస్సేన్, మాదార్, అనిల్, నాగుల్, రఫీ, జాన్‌పాషా, ఉమ్మర్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని నియంత్రించాలి



మిల్లు ఎదుట మాట్లాడుతున్న గ్రామస్తులు

నాగారం : మండల పరిధిలోని ఈటూరు ఆవాసం ప్రగతినగర్‌లో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ రైస్‌మిల్లు నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆదివారం మిల్లు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రగతినగర్ గ్రామ సమీపంలో మిల్లు ఉండడంతో మిల్లు నుంచి వెలువడే వ్యర్థాలు, వరిపొట్టు, దుమ్ము, ధూళి జనావాసాలపై పడి తమ ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మిల్లు యజమానులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మిల్లు యజమానులపై చర్యలు తీసుకొని, కాలుష్యాన్ని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నంది ప్రతాప్‌రెడ్డి, మందాడి మోహన్‌రెడ్డి, తాడూరి లింగయ్య, కుంభం దామోదర్‌రెడ్డి, కొడకండ్ల సోమిరెడ్డి, గంట రేణుకమ్మ, చెన్నబోయిన మల్లయ్య పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

- ఎమ్మెల్యే మందుల సామేల్



బస్సులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం మహిళలకు వరంలాంటిదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జెండా ఊపి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ ప్రభుత్వంలో పాలకులు సేవకులుగా పనిచేస్తారని తెలిపారు. ప్రతి మహిళ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రమంతటా ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. అనంతరంలో బస్సులో ప్రయాణించి మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సురేందర్, పీడీ కిరణ్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, దొనకొండ రమేష్, పెండెం రామ్మూర్తి, పెద్దబోయిన అజయ్, కృష్ణమూర్తి, రాంబాబు, కొండ రాజు, అనోక్, మల్లేష్‌నేత, రాములు, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి, పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం నియోజకవర్గ ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ అందుతుందని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షలనుంచి 10 లక్షలకు పెంచిందన్నారు. ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల్లో ముందుగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తుంగతుర్తి, మోత్కూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికైన తర్వాత నియోజకవర్గానికి మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీడీ కిరణ్‌కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డాక్టర్ వెంకటరమణ, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, దొనకొండ రమేష్, పెండెం రాంమూర్తి, పెద్దబోయిన అజయ్, కృష్ణమూర్తి, రాంబాబు, కొండ రాజు, రాములు, సృజన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న యూత్ సభ్యులు

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ఉప్పుల లలిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబానికి గ్రామానికి చెందిన శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన సైదులు యాదవ్, బయ్య వెంకన్న యాదవ్, యర్రబోయిన సైదులు యాదవ్, ఉప్పుల సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శాంతి కల్యాణం

భానుపురి : కార్తీక మాసం పురస్కరించుకొని ఈ నెల 11న మాస శివరాత్రి సందర్భంగా పట్టణంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి దేవస్థానంలో శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవాలయ అర్చకుడు వలివేటి వీరభద్రశర్మ, కార్యనిర్వహణాధికారి ఎంపీ.లక్ష్మణ్‌రావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాత్రి 7.30 గంటలకు జరిగే ఈ కల్యాణోత్సవానికి భక్తులు హాజరు కావాలని కోరారు.

డంపింగ్ యార్డుల్లా హైవే కల్వర్టులు



అర్వపల్లి సమీపంలో చెత్త, వ్యర్థ పదార్థాలతో నిండిన కల్వర్టు



సీతారాంపురం సమీపంలో..



హైవేపై కల్వర్టుల వద్ద చెత్తకుప్పలు

- నకిరేకల్–తానంచర్ల హైవే వెంబడి చెత్తకుప్పలమయంగా పరిసరాలు
- చెత్త, వ్యర్థాలతో నిండిపోతున్న కల్వర్టులు

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల 365 హైవేపై ఉన్న రోడ్డు కల్వర్టులు డంపింగ్ యార్డుల్లా మారాయి. రోడ్డు వెంట వచ్చే వర్షపు నీరు వెళ్లడానికై హైవేపై శాలిగౌరారం మండలం నుంచి జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి మండలాల మీదుగా మద్దిరాల వరకు పలు చోట్ల కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. అయితే ఈ కల్వర్టుల సమీపంలోని గ్రామాల ప్రజలు, చిరు వ్యాపారులు చెత్త, వ్యర్థ పదార్థాలను తీసుకెళ్లి కల్వర్టుల్లో పారబోస్తున్నారు. దీంతో ఈహైవేపై ఏ కల్వర్టును చూసినా చెత్త, వ్యర్థాలతో నిండిపోయి ఉంటుంది. అంతేకాకుండా ఈ ప్రదేశాల వద్ద దుర్వాసన వెదజల్లుతోంది. ఈ వ్యర్థాల వల్ల కోతులు, కుక్కలు కల్వర్టుల వెంట తిరుగుతూ రోడ్లపైకి పరుగులు తీస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చెత్త, వ్యర్థాలను కల్వర్టుల్లో పోయవద్దని సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించినా ఎలాంటి మార్పు రావడం లేదు. రోజు రోజుకూ ఈకల్వర్టుల్లో చెత్త, వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కల్వర్టుల్లో నిండిన చెత్త, వ్యర్థాలను తొలగించి, మళ్లీ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కల్వర్టు చెత్తతో నిండిపోయింది



అర్వపల్లి శివారులో తుంగతుర్తి వెళ్లే రోడ్డు నందు పొలాల పక్కన హైవే వెంట నిర్మించిన కల్వర్టు చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో కోతులు, కుక్కలు ఈ వ్యర్థాల వద్దకు వస్తూ రోడ్డుపై వెళ్లే వారిని కరుస్తున్నాయి. ముఖ్యంగా ఈ చెత్త వ్యర్థాలతో దుర్వాసన వస్తోంది. వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నాం.

– మనుబోతు శివకుమార్, అర్వపల్లి

వ్యర్థాలు వేయకుండా చూడాలి



నకిరేకల్–తానంచర్ల హైవే వెంట గ్రామాల్లో పలు చోట్ల నిర్మించిన కల్వర్టులు చెత్తతో పూడిపోయాయి. దీంతో వర్షపు నీరు సక్రమంగా బయటకు వెళ్లని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి సమీపంలోని గ్రామాల ప్రజలు కల్వర్టుల్లో చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలి.

– ఈదురు వీరపాపయ్య, అర్వపల్లి

సంతలో సౌకర్యాలు కరువు

- తుంగతుర్తి సంతలో కొరవడిన కనీస వసతులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తుంగతుర్తిలోని సంత

తుంగతుర్తి : తుంగతుర్తిలో ప్రతి సోమవారం నిర్వహించే సంతలో వసతులు కరువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంతకు సుమారు 1000 నుంచి 1500 మంది ప్రజలు వస్తుంటారు. ఈ సంతలో వ్యాపారం లక్షల్లో సాగుతుంది. సంతలో కూరగాయలు, మేకల, గొర్రెల క్రయ, విక్రయాలు జరుగుతుంటాయి. సంత నిర్వహణకు ప్రతి సంవత్సరం టెండర్లు నిర్వహిస్తారు. ఈ టెండర్ ద్వారా గ్రామ పంచాయతీకి లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుత సంవత్సరం రూ.4.50లక్షలకు సంత వేలం జరిగింది. సంత ద్వారా లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా పాలకులు, అధికారులు మాత్రం ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంతో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంతలో నీటి సౌకర్యం, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఏ ఒక్కటి కూడా లేదు. దీంతో సంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మేకల, గొర్రెల సంతను ప్రైవేటు స్థలంలో నిర్వహిస్తుండటంతో స్థల కొరతతో పాటు మౌలిక వసతులు లేక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. సంతకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని వ్యాపారులు కోరుతున్నారు. సంత సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నడుస్తుంది. ఈ సమయంలో ప్రజల రద్దీ అధికంగా ఉంటుంది. కానీ సంతలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంత పరిసరాల్లో దొంగలు సైతం తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. గతంలో పలువురి సెల్‌ఫోన్లు సంతలో చోరీకి గురయ్యాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సంతలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



తుంగతుర్తిలో జరిగే వారాంతపు సంతలో మౌలిక వసతులు కల్పించాలి. సంతకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు వస్తుంటారు. సంతలో తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, లైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– గోపగాని రమేష్, తుంగతుర్తి

తెలంగాణలో విద్యారంగాన్ని పరిరక్షించాలి



మంత్రి ఉత్తమ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యాసంస్థల ప్రతినిధులు

కోదాడ : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలని కేజీ టూ పీజీ విద్యాసంస్థల ప్రతినిధులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఆదివారం వారు హైదరాబాద్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం అందించారు. విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందున్నారని తెలిపారు. గడిచిన 10సంవత్సరాల్లో ప్రభుత్వ విధానాలతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యాసంస్థలు 50శాతం మూతపడ్డాయన్నారు. కార్యక్రమంలో గింజల రమణారెడ్డి, టి.విజయభాస్కర్‌రెడ్డి, బి.సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్‌రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో దాత ఓరుగంటి నారాయణ అతడి కుమారుల సహకారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో 500మంది మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసు నాయుడు, గడ్డం సూర్యారెడ్డి, బర్మావత్ సీతరాం సింగ్, నాగరాజు, పవన్, రంగా, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక

పెన్‌పహాడ్ : గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్వి సూపర్ స్పెషాలిటీ డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం కోసం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం ఈ శిబిరం ద్వారా 250మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అలుక ప్రేమ్‌కుమార్‌గౌడ్, గోపీకృష్ణ, రవికుమార్, బెల్లంకొండ రామ్మూర్తి, పీఆర్వో వెంకన్న, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.